


**బీమా ఉద్యోగుల పోరాట ఫలితమే జిఎస్‌టి రద్దు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 06 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# సాగర్ మొత్తం గేట్లు మూసివేత

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి వస్తున్న వరద ప్రవాహం బాగా తగ్గిపోవడంతో ఆదివారం అధికారులు ప్రాజెక్ట్ మొత్తం గేట్లు మూసివేశారు. గత కొన్ని రోజులుగా రెండు లక్షలకు పైగా ఉన్న ఇన్ ఫ్లో క్రమంగా తగ్గుతూ ఆదివారానికి 63398 క్యూసెక్కులుగా ఉండటంతో మొత్తం గేట్లను మూసివేశారు.ఆదివారం ఉదయం 10 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల హఠాత్తుగా వరద ప్రవాహం తగ్గిపోవడంతో రెండు గేట్లకు కుదించారు ఆతరువాత వెంటనే మొత్తం గేట్లను మూసివేశారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు గాను ఆదివారం సాయంత్రానికి 587.50 అడుగులుగా ఉన్నది. కుడి ఎడమల కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగిస్తూ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 63398 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తూఉంటే 55537 క్యూసెక్కుల నీటిని అవుట్ ఫ్లో గా దిగువకు విడుదల చేస్తున్నారు.



### సాగర్‌లో క్రిక్కిరిసి నపర్యాటకులు
### ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం..

సాగర్ అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులతో సాగర్ పరిసర ప్రాంతాలలో ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది. గత కొన్ని రోజులుగా 26 గేట్ల ద్వారా కొనసాగించిన నీటి విడుదల ఆదివారం మొత్తం గేట్లను మూసివేసిన కూడా పరిసర ప్రాంతాలు పర్యాటకులతో అత్యంత రద్దీగా మారటం గమనార్హం. వాహనాల రద్దీ భారీగా పెరగడంతో స్థానికంగా ఉ న్న లాంచీ స్టేషన్, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త , పాత వంతెనల వద్ద పర్యటకులతో కిక్కిరిసిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తూ ఉన్నారు. అయితే ప్రాజెక్ట్ మొత్తం గేట్లు మూసివేయడంతో పర్యాటకులు నిరాశతో వెను తిరుగుతున్నారు.



## అకాల వర్షాలతో....
# పత్తి రైతుల ఆశలు గల్లంతు

### దిక్కుతోచని స్థితిలో పత్తి రైతు...ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నపం

**ప్రజాపక్షం/గుండాల :** అకాల వర్షాలతో ఈ ఏడు పత్తి రైతుల ఆశలు గల్లంతు అయ్యాయి. పత్తి పంట పూత పూసి కాయ కాసి కాయ పగిలే సమయానికి పత్తి పంటపై వరుణుడు కన్నెర్ర చేసి పత్తి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండల వ్యాప్తంగా రైతులు పత్తి సాగువైపు మొగ్గుచూపి పంట పిండిస్తున్న వేళ మంచి పంట పండి లాభాలు మిగులస్తుందన్న సమయంలో అకాల వర్షాలకు రైతులు వేసిన పత్తి పంట కాయక ముందే తీవ్ర నష్టాలను మిగిల్చింది. అకాల వర్షాలకు తోడుగా పత్తిలో వచ్చే తెగుళ్ళతో రైతుకు తీరని నష్టాల భారీన పడుతున్న పరిస్థితి నెలకొంది. గత మూడు సంవత్సరాల నుండి నష్టాల భారీన పడుతున్న పత్తి రైతుకు ఈ ఏడు కూడా వర్షాల వలన నష్టం వాటిల్లడం జరగడంతో ఎటు పాలుపోలేని పరిస్థితిలో రైతన్న దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ఒక వైపు పంటలను కౌలుకు తీసుకొని అప్పులు తెచ్చి పంట వేసుకుని పండించిన పంటను మార్కెట్లో అమ్ముకొని డబ్బులు సంపాదించుకుందామని కౌలు రైతులు ఎంతో ఆశతో ఉన్న తరుణంలో వర్షాలు, తెగుళ్ల వల్ల తీవ్ర నష్టం వాటిల్లి రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు క్షేత్ర స్థాయిలో అధికారులను రైతుల వద్దకు పంపి పంట నష్టాలను పరిశీలించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# మా గోడు పట్టదా?

జూలూరు-రుద్రవెల్లి మూసీనది వరద ఉద్ధృతి..

బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక ప్రయాణికులు అష్టకష్టాలు

ఏళ్లు గడుస్తున్నా వంతెన నిర్మాణానికి గ్రహణం

దాదాపు రూ.10 కోట్లతో బ్రిడ్జి 2016లో పనులకు శ్రీకారం..నేటికీ అసంపూర్తి

ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం న్యాయ పరమైన చిక్కులతో అవస్థలు

లో లెవెల్ బ్రిడ్జితో నది ఒప్పొంగిన ప్రతీసారి జిల్లా కేంద్రానికి పోచంపల్లికి రాక పోకలు బంద్




# ‘స్థానిక’ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుదాం

### సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు నల్పరాజు రామలింగయ్య

**ప్రజాపక్షం/చండూరు:** త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు గెలుపే లక్ష్యంగా సైనికుల్లా కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యుడు నల్పరాజు రామలింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రం లోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో నిర్వహించిన మండల పార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశానికి రామలింగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చండూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలమైన పార్టీ అని అన్నారు. మండలంలో బలమున్న గ్రామాలలో పోటీ చేయుటకు పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ తో పొత్తు ఉన్న లేకున్న ఎంపిటీసి ,సర్పంచ్‌లుగా ఒంటరిగా పోటీ చేయుటకు సిద్దంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న సిపిఐని గెలిపించుటకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు , మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్, కర్నాటి వెంకటేశం , దోటి వెంకన్న, బండమీది వెంకన్న , సిహెచ్ ఊషయ్య , గంట రమేష్ , ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.





## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని కొరటికల్ గ్రామ శాలివాహన సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా నరకుడుబిండెల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నరకుడుబిండెల సైదులు, సహాయ కార్యదర్శిగా నరుకుడు బిండెల సత్యపాల్, కోశాధికారిగా నరకుడు బిండెల అబ్బులు, సహాయ కోశాధికారిగా నరుకుడుబిండెల శ్రీహరి, గౌరవ అధ్యక్షులుగా నరకుడు బిండెల సత్తయ్య, నరుకుడుబిండెల బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా నరుకుడుబిండెల ఇస్తారి, నరకుడు బిండెల నరసింహ, నరకుడుబిండెల శ్రీను, నరుకుడుబిండెల సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా నరుకుడుబిండేల సిద్ధులు, నరుకుడు బిండెల శంకర్, నరుకుడు బిండెల సత్యనారాయణ, నరుకుడు బిండెల నాగరాజు, నరకుడు బిండెల ప్రవీణ్, నరుకుడు బిండెల నవీన్, నరుకుడు బిండెల మల్లిఖార్జున్ ఎన్నికయ్యారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల హర్షిత్ (నాని) మృతి చెందగా వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, బిజ్జాల సోమరాజు, దుంపల కిష్టరెడ్డి, లగ్గాని లక్ష్మీ నారాయణ, కంసాని రాంరెడ్డి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ):** మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా ఉత్తమమైన వృత్తి, అందరు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఐలయ్య, చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి, రేణుకా, ఉపేంద్, లావణ్య పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించే వారికే జెఏసి మద్దతు



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజా సమస్యలను పరిష్కరించే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెఏసి మద్ధతు ఉంటుందని సామాజిక జెఏసి మండల జెఏసి చైర్మన్ భూపతి రాములు తెలిపారు. ఆదివారం ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన మండల జెఏసి ముఖ్య కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు రాజకీయాల పేరుతో వారి ఆస్తులు తప్ప ప్రజలను పట్టించుకునే వారు లేకుండాపోయారన్నారు. త్వరలో గ్రామాల్లో నెలకొన్న సమస్యల సాధనకు జెఏసి అఖిల పక్షాల, యువజన మహిళా సంఘాల మద్ధతుతో పాద యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ఎన్నికల్లో పోటీకి దిగుతామన్నారు. ప్రజలకు సేవా చేయాలనే దృక్పదం ఉన్న వారు జెఏసికి మద్ధతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతగాని కర్ణాకర్, గంపల కృపాకర్, నల్ల గొండ నాగయ్య, నాయిని నాగరాజు, గుండు రమేష్ పాల్గొన్నారు.

## అండాశయ ట్యూమర్‌ని తొలగించిన డాక్టర్లు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని రాజేశ్వరి హాస్పిటల్ లో మరో విశేష విజయాన్ని నమోదు చేశారు. అడవిదేవరపల్లి గ్రామానికి చెందిన 55 ఏ ళ్ల మహిళలకు అండాశయంలో ఏర్పడిన 6.5 కిలోల భారీ ట్యూమర్‌ను ఆదివారం విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్రా జేశ్వరి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను , గైనకాలజిస్ట్ లాపరస్కోపిక్ సర్జన్ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ మహిళ కొంతకాలంగా కడుపు ఉబ్బరం, ఊపిరి ఆడకపోవడం అసౌకర్యం ఉండటంతో పరీక్షలు చేయగా, అండాశయంలో పెద్ద ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నా రు. 6.5 కిలోల బరువున్న ట్యూమర్‌ను జాగ్రత్తగా పూర్తిగా తొలగించామని దీంతో శస్త్రచికిత్స విజయవంతంగా ముగిసిందని శస్త్రచికిత్స తర్వాత ఆ మహి ళ బాగా కోలుకుంటున్నారు.అండాశయ ట్యూమర్లు చాలా కాలం మౌనంగా పెరుగుతుంటాయని సమయానికి గుర్తించడం, సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చుని. ప్రతి మహిళా నిరంతర గైనకాలజీ చెకప్ చేయించుకోవాలని సూచించారు.

## దర్గాను దర్శించుకున్న మీర్జా నిసార్ అహ్మద్ బేగ్



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండలోని దర్గా హజ్రత్ సయ్యద్ షా లతీపుల్లా ఖాద్రి దర్గా షరీఫ్ ను ఆదివారం సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ మీర్జా నిసార్ అహ్మద్ బేగ్ , హైకోర్టు అడ్వకేట్ సలాహుద్దీన్ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముతవల్లీలు,ఇనందార్లు, ఉర్స్ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఉర్సు ఏర్పాట్లపై ఉర్సు కమిటీ సభ్యులు, ఇనామ్దార్లు, ముత్తవల్లీలతో సమావేశమై ముఖ్యమైన చర్చలు జరిపారు.దర్గా ఉర్సు ఏర్పాట్లలో మతసహనం, సేవా స్ఫూర్తి ప్రతిబింబమైందని ప్రముఖులు ప్రశంసించారు.దర్గా షరీఫ్ అభివృద్ధి, ఉర్సు ఏర్పాట్లలో సహకరించి న మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సాహెబ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు హషాం సాహెబ్, అడ్వకేట్ ఎస్.ఆర్. టాగోర్ సాహెబ్, ఇమ్తియాజ్ హుసైన్ సాహెబ్, సభ్యులు జియా ఉద్దీన్ సాహెబ్, వహాబ్ ఖాన్, సయ్యద్ ఇర్ఫాన్, ఇనామ్దార్లు ముత్తవల్లీలు సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఘౌస్ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఉబైద్ ఉల్లా ఖాద్రి, సల్మాన్ ఖాద్రి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (గరిడేపల్లి) :** తెలంగాణ ఏర్పడి దశాబ్ధ కాలం గడిచినా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని గరిడేపల్లి సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని తాళ్ళమల్కాపురం గ్రామంలో సిపిఎం జనరల్‌బాడీ సమావేశం మచ్చ గురువయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు బతుకులు దయనీయంగా మారాయన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు నూతన ఆర్థిక విధానాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డీజిల్, గ్యాస్ రోజువారి వాడుకునే వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలను ఇక్కట్లపాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యలపై ప్రజల్ని చైతన్యవంతులు చేసి ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కొణతం కృష్ణయ్య, బసవజు బాబు, కొణతం వీరయ్య, వట్టికూటి వినోద్, రాతికింది వరప్రసాద్ పాల్గొన్నారు.



## రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అస్థికలు నిమజ్జనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను వాడపల్లిలోని కృష్ణ, తుంగభద్ర, మూసీ సంగమంలో ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు. ఆదివారం వాడపల్లి క్షేత్రంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులు అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా సంగమంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జెన్నారెడ్డి ప్రతాప్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, కోతి గోపాల్‌రెడ్డి, యండి అంజద్ అలి, తంగెళ్ళ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవార్డుకు డాక్టర్ జె ప్రసన్నకుమారి ఎంపిక




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (గరిడేపల్లి) :** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్లోబల్ జ్ఞాన్ అకాడమీ కడప ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు గడ్డిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి ఎంపిక అయ్యారు. మొత్తం 1390 దరఖాస్తులలో నుండి 20 మంది ఉపాధ్యాయులను తుది జాబితాకు ఎంపిక చేశారు. వారిలో జ్యూరీ ఎంపిక చేసిన టాప్ 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులలో డాక్టర్ ప్రసన్నకుమారి ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఆవిష్కరణాత్మక బోధనా విధానాలు, విద్యానాయకత్వం, విద్యార్థి కేంద్రిత అభ్యాసంపై కట్టుబాటు కారణంగా ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. అవార్డు రావడంపట్ల తెలంగాణ మోడల్ స్కూల్స్, సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## చిన్నారులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు బోయపల్లి వెంకటేశం కుతుళ్ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవము కార్యక్రమం ఆదివారం బంగారిగడ్డలోని ఎస్ఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ,మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదగోని విజయలక్ష్మి , కర్నాటి వెంకటేశం , దోటి వెంకన్న, పల్లె నర్సింహ్మా, బోయపల్లి బిక్షమయ్య, బోయపల్లి జంగయ్య, పల్లె శంకరయ్య, జక్కలి పరమేష్, తలారి ముత్తయ్య , పల్లె మల్లేశం , కొండ్రెడ్డి రమేష్, లక్షకోటి , శివలింగయ్య ,మాదగోని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి కాకా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికుల పక్షపాతి మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వెంకటస్వామి జయంతిని పురస్కరించుకోని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి వెంకటస్వామి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నేత అని కొనియాడారు. హైద్రాబాద్‌లో కార్మికులు, నిరుపేదలకు బస్తీలు కట్టించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో సామాజికవేత్త, వైద్యులు జాడి రాజు, కాంగ్రెస్ నాయకులు కోడిరెక్క శౌరి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందచేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బలికె లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి అందించిన రూ.5వేలను బీఆర్‌ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్‌రెడ్డి అందించగా ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ రూ.5వేలను ఈడెం శ్రీనివాస్ ద్వారా అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పున్నా వెంకటేశం, పిట్ట మహేందర్‌రెడ్డి, తలారి నరసింహా, బలికె నరసింహా, మంగ శ్రీశైలం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మానవతా స్పృహ కలిగిన ఆర్తి కవి బైరెడ్డి కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆర్తి, ఆవేశం, మానవీయ స్పృహతో కూడిన కవిత్వం తో బైరెడ్డి కృష్ణారెడ్డి రాసారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కె. కనకాచారి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్విఆర్ స్కూల్లో జరిగిన బైరెడ్డి కృష్ణారెడ్డి ఆత్మీయ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకాచారి మాట్లాడుతూ ఆర్తి కవిగా బైరెడ్డి కృష్ణారెడ్డి తెలుగు సాహిత్యంలో లబ్ద ప్రతిష్టుడు అన్నారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం బైరెడ్డి కృష్ణారెడ్డికి కవిత్వంలో కీర్తి పురస్కారం ప్రకటించిన సందర్భంగా నల్లగొండ సాహిత్య సంస్థలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఆర్తి పేరుతో కవిత్వ సంపుటాలు వెలువరిస్తూ తనదైన ముద్ర వేశారన్నారు. మునాసు వెంకట్ మాట్లాడుతూ తన కవిత్వాన్ని తానే పదేపదే పునర్మూల్యాంకనం చేసుకుంటూ స్వచ్ఛమైన కవిత్వాన్ని వెలువరించిన కవి గా బైరెడ్డి కృష్ణారెడ్డిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డా. తండు కృష్ణ కౌండిన్య, కోమటి మధుసూదన్, మాదగాని శంకరయ్య, డాక్టర్ పగడాల నాగేందర్, ఎలికట్టె శంకర్రావు, డాక్టర్ హిమవంత రెడ్డి, బండారు శంకర్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, భీమార్జున్ రెడ్డి, దాసరి శ్రీరాములు, డాక్టర్ మేక ఉమారెడ్డి, గంటెకంపు గణేష్, డాక్టర్ దైద రవి, సంధ్య, అంబటి వెంకన్న, దేవులపల్లి రామచంద్రయ్య, డాక్టర్ చింతోజు మల్లికార్జున చారి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# 'కాకా' సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాలకు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ కొనియాడారు. గురువారం కాకా 96వ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి విగ్రహానికి ఆయన మాలహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి కాకా దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి




**ప్రజాపక్షం/మాడుగుల పల్లి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో తిప్పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ ప్రజల కోసం పార్టీ కోసం నమ్మకంగా పనిచేసే సమర్థులైన వ్యక్తులను పార్టీ అభ్యర్థులుగా సూచించాలని ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలను నాయకులను కోరారు.. గతంలో కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవమని, వారిని నమ్మి పార్టీ చేతుల్లో పెడితే తీరా అసెంబ్లీ ఎన్నిక సమయంలో వెన్నుపోటు పొడిచి పార్టీకి ద్రోహం చేశారని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు లొడంగి గోవర్ధన్, గోదావరి గూడెం మాజీ ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డిపాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి శోభాయాత్ర



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర పరిధిలోని 14వ డివిజన్ కొత్తగూడెంలో దుర్గామాత శోభాయాత్ర భక్త జన సందోహం నడుమ ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు అమ్మవారికి పూజలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. నవరాత్రోత్సవాల అనంతరం అమ్మవారి నిమజ్జనం, శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్త జన సందోహం మధ్య డప్పు, కోలాట, నృత్యాల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు, బుడిగె వెంకన్న, చాగంటి వెంకటనర్సయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మి నారాయణ, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గొడుగు రాము, పర్వత సైదులు, చింతకాయల హన్మంతరావు, పగడాల శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, భూమా రామ్మూర్తి, రేణుక, వెంకటమ్మ, వెంకటనర్సమ్మ, సుశీల, ఉపేంద్ర, పార్వతి, ఆదిలక్ష్మి , పద్మ, పావని, నాగమణి, లక్ష్మి , ఖాసింబీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుమూసి....మరొకరికి చూపునిచ్చిన రిషిక్



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** స్నేహితులతో కలిసి దసర సెలవుల్లోఆనందాక్షణాలను గడపాలని పదవ తరగతి బ్యాచ్ క్లాస్మేట్స్ గెట్ టుగెదర్ పార్టీని ఏర్పాటు చేసుకొని ప్రాణాలను విడివడం తో ఇద్దరు స్నేహితుల కుటుంబంలో విషాదన్ని మిగిలిచి వెళ్లారు. శనివారం మండలం పరిధిలోని జువ్వి గూడెం ఆవాస గ్రామమైన వెంకటేశ్వర బావి వద్దగల ఫామ్ హౌస్ లో 13 మంది స్నేహితులు కలవగా వారిలో ఇద్దరు ఈతకు వెళ్లి నీటిలో ప్రాణాలు వదిలిన ఘటనతో నార్కట్ పల్లి లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన ఇద్దరిలో ఒకరు నార్కట్ పల్లి పట్టణానికి చెందిన వ్యాపార వేత్త నల్లగొండ నాగరాజుస్వాతి ల పెద్ద కుమారుడు నల్గొండ రిషిక్ నీటిలో మునిగి చనిపోవడం తో కొడుకు మరణించిన మరొకరికి చూపునివ్వాలనే సదుద్దేశ్యంతో లైయన్స్ క్లబ్ కు నేత్ర దానం చేసి మరో ఇద్దరికీ వెలుగునిచ్చారు. లైయన్స్‌క్లబ్ వారు తల్లిదండ్రులను అభినందించి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఆర్మీ పై మమకారంతో మృతదేహానికి యూనిఫామ్

నీటిలో మునిగి మరణించిన నల్లగొండ రిషిక్ భవిష్యత్తులో ఆర్మీ కెళ్ళి దేశానికి గొప్ప సేవలు అందించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తానని నిత్యం చెపుతుండడంతో అనంత లోకాలకు వెళ్లిన రిషిక్ మృతదేహానికి ఆర్మీ డ్రెస్ తోనే సాగనంపారు. ఇది చూసిన ప్రజలు గుండెలు బాదుకుని శోక సముద్రంలో మునిగారు. కొడుకును కోల్పోయిన ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

# ముగ్గురు ఉపాధ్యాయులకు అంతర్జాతీయ పురస్కారం




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు అంతర్జాతీయ పురస్కారం లభించింది. ముదిగొండ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అవధానుల మురళీకృష్ణ, పేరువంచ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎండి మౌలానా, కామంచికల్ ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జి.రఘుకుమార్ లను అంతర్జాతీయ బెస్ట్ గురు పురస్కారం పొందారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో గురుస్ స్టూడెంట్స్ పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా (జిఎస్‌పి), పీపుల్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు, కవులు, కళాకారులు, రచయితల సంఘాల వేదిక ఆధ్వర్యంలో అవధానుల మురళీకృష్ణ, ఎండి మౌలానా, జి. రఘు కుమార్ లకు రచయితల సంఘం వేదిక అధ్యక్షులు గంగారపు మల్లేశం, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె. రామకృష్ణ, డా॥ టి. అంజయ్య, జాతీయ జిఎస్‌పి కోశాధికారి సుమలత చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. జిల్లాలోని ముగ్గురు ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్న సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి...

**ప్రజాపక్షం/గుండాల;** రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గుండాల మండల ప్రజలను కోరారు. ఆదివారం సిపిఎం మండల కమిటి సమావేశం బత్తిని బిక్షం అధ్యక్షతన జరిగింది. ఈసమావశంలో మల్లేశం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల ప్రజలు డబ్బు, మధ్యం, అమలు కాని హామీలకు మోసపోకుండా చైతన్యంతో ఆలోచించి ప్రజల సమస్యలపై పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు, మండల కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.



# సిపిఐ(ఎం) అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి



**ప్రజాపక్షం/వైరాః** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. వైరా మండలం విప్పలమడక ఎంపిటిసి పరిధిలోని శాఖలు విప్పలమడక, లింగన్నపాలెం పార్టీ సభ్యుల సమావేశం వైరా బోడేపూడి భవనంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న భూక్యా వీరభద్రం మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం కోసం అనేక పోరాటాలు చేసిందని, నిధులు, విధులు, అధికారాలు స్థానిక సంస్థలకు కేటాయించాలని పార్టీ కొట్లాడుతుందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను ప్రజలు గెలిపించారని కోరారు. సిపిఎంతో ఎన్నికల్లో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో ఎన్నికలు సర్దుబాటు చేసుకొని ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాజోజి రమణ, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, మండల కమిటీ సభ్యులు మేడా శరాబంది, బాణాల కృష్ణమాచారి, షేక్ జాని, లింగన్నపాలెం మాజీ సర్పంచ్ బాణాల వెంకట్రావమ్మ, మురళి, గరిడేపల్లి పుల్లయ్య, పుల్లయ్య, నాగేంద్ర చారి, మేరా, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక' సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** స్థానిక సంస్థలు సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జూలూరుపాడులో మండల కౌన్సి ల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో ప్రజల పక్షాన సిపిఐ నిలబడి పరిష్కారం కోసం పోరాడుతుందని, పార్టీ శ్రేణులు అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. మండలంలో అన్ని ఎంపీటీసీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని, జెడ్పిటిసి స్థానానికి కూడా పోటీ చేస్తామని తెలిపారు. కలిసొచ్చే పార్టీల పొత్తుల అవగాహనతో ముందుకు వెళ్తామన్నారు. డిసెంబర్‌లో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాల సందర్భంగా ఖమ్మంలో భారీ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుండె పిన్ని, మధు, యాస రోశయ్య, వలమల్ల సామేలు, కిలారి ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య, తూము కోటయ్య, చిమట ముత్తయ్య, కంపసాటి నాగేశ్వరారవు, కొండా వీరయ్య, బరగడ రమేష్, పాలెపు ప్రభాకర్, చీమకుర్తి సంతోష్, కొండల్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మకు మంత్రి తుమ్మల నివాళి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన కమ్మ సంఘం అధ్యక్షుడు తోడ రాధాకృష్ణ తల్లి తోట మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం దశదిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, వైస్ చైర్మన్ మల్కం గంగులు, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు,మాజీ ఎంపీపీ లు ఆరెం వరలక్ష్మి, ముక్తి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభన్ నాయక్ , సిపిఐ మండల కార్యదర్శి జాగాలముడి రంజిత్ కుమార్.టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్, మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, మండల నాయకులు బానోతు రామారావు, తాళ్లూరి అప్పారావు, ఎండ్రాతి శ్రీను, ఆరెం రామయ్య, కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, మాదినేని అశోక్, వేముల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుదాం



**ప్రజాపక్షం/భద్రాచలం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుదామని నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారామ్, కంభంపాటి సురేష్ అన్నారు. ఆ పార్టీ మండలాధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు అధ్యక్షతన ఆదివారీ ఎన్‌టీఆర్ విగ్రహం సెంటర్లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం పట్టణాభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని, కరకట్ట నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, నూతన ప్రభుత్వాస్పత్రి, రామాలయం అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పట్టుకుని స్థానిక ఎన్నికల్లో పెద్దఎత్తున టీడీపీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, చుక్కమ్మ, ఆదినారాయణ, చిట్టిబాబు, జ్యోతిర్మయి, భాగ్యలక్ష్మి , అచ్చుత రావు తదితరులు పాల్గొన్నారు.

# నెలలు గడవక ముందే సిసి రోడ్డుకు పగుళ్లు..!

**-నాణ్యతా లోపమే పగుళ్లకు కారణమా?**
**-మున్సిపల్ డిఈ, ఏఈపై ప్రజల ఆగ్రహం**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రింగు రోడ్డు నుండి రిజర్వాయర్ వెళ్లే రోడ్డు కెనాల్ వద్దకు ఇటీవల సిసి రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు వేసి నెలలు గడవక ముందే రోడ్లు పగుళ్లు ఇస్తున్నాయి. రోడ్డు నిర్మాణంలో ఎంత నాణ్యత ఉందో అర్థమవుతుంది. ఇప్పటికే పలువురు రోడ్లు పగుళ్లు చూసి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా వైరా మున్సిపాలిటీలో జరిగే పనుల్లో నాణ్యత లోపంతో జరుగుతున్నాయని మున్సిపాల్ డిఈ, ఏఈకి పర్యవేక్షణ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదైనా వర్క్ జరిగేటప్పుడు కనీసం ఆ ప్రాంతంలో వారు కనిపించడం లేదని వచ్చామా చూసామా వెళ్లిపోయామని ధోరణిలో ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల నిధులు రోడ్ల నిర్మాణాన్ని కేటాయిస్తే రోడ్లు నిర్మాణంలో నాణ్యత ఉందా లేదా అక్కడ ఉండి పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులది కాదా ఒక్కసారి ఆలోచించాలి. పర్యాటక కేంద్రానికి వెళ్లే ఈదారి ఎంతో ఉపయోగకరమైంది. అలాంటి దారికి ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు వేసిన కొద్దిరోజులకే పగుళ్లతో కనబడటం నాణ్యత ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. అధికారులు ఇప్పటికైనా మున్సిపాలిటీలో జరిగే పనుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యతతో చేసే విధంగా చూడాలని, పనులు జరిగేటప్పుడు అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

**-బిపి, షుగర్, కంటి 61వ ప్రత్యేక క్యాంపు విజయవంతం**
**-బత్తినేని వైద్యసేవలు సద్వినియోగించుకోండి**
**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



**ప్రజాపక్షం/బోనకల్:** సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాలలో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ప్రకాశరావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడేవారికి ప్రజలకు ఎన్నటికీ మరిచిపోరు అనడానికి ప్రకాశరావు జీవితమే అందుకు నిదర్శమన్నారు. ప్రకాశరావు ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి కోసం పోరాడి తన సర్వస్వాన్ని సైతం త్యాగం చేశారని అన్నారు. తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సదృద్దేశ్యంతో బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ఐదేళ్లుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ప్రకాశరావు తనయుడు, తనయురాలు, మనవళ్లు, అలుళ్లు నేటికి ఆయన ఆశయాలను సాధనకోసం కృషి చేయడం గొప్ప విషయమని అన్నారు. క్యాంపులో ఆయా గ్రామాల నుంచి బిపి, షుగర్, కంటి సంబంధిత వ్యాధులతో బాధపడే వారు కేవలం రూ. 100లకే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పొందుతున్నారన్నారు. బిపి, షుగర్ పేషంట్లకు ఈ ప్రత్యేక క్యాంపు వరంగా మారిందని, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ క్యాంపులో వైద్యులు ప్రశంస 100 మంది పేషంట్లకు వైద్యసేవలందించగా, క్యాంపు సహాయకులు మందులను పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సహాయకులు యంగల గిరి, గ్రామీణ వైద్యులు కాకాటి కరుణాకర్, గొల్లపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి ఎస్టీలకు దక్కనున్న ఎంపిపి పదవి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి (ఎంపిపి) 2025 లో ఎస్టీ జనరల్ కు దక్కనుంది. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి తొలిసారి ఎస్టీ లను వరించనుంది. తొలిసారి ఈ అవకాశం రావడంతో షెడ్యూల్ తెగలకు చెందిన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టారు. ప్రజల వద్దకే పాలనని అనేక విప్లవాత్మక మార్పులు చేశారు. అందులో భాగంగానే నాటి ప్రభుత్వం మండల వ్యవస్థ ఏర్పాటు చేసి 1988 లో చట్టం చేసి దానిని ఆమోదించారు. అది 1989 లో అమలు జరిగి మండల ప్రజా పరిషత్ గా ప్రారంభం అయ్యింది. పాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. పెనుబల్లి మండలంలో నాటి నుండి జరిగిన ఎంపీపి పదవికి జరిగిన ఎన్నికల్లో ఎస్టి లకు రిజర్వేషన్ దక్కలేదు. మొదటి ఎంపిపిగా జనరల్ కోటాలో అభ్యర్థి శీలం పద్మజ, రెండో దఫా యస్సి అభ్యర్థి గొల్లమందల సుజాత ఎంపిపి అయ్యారు. తరువాత బిసి అభ్యర్థి కర్రి రంగారావు, బిసి మహిళ చెక్కిలాల విజయ మోహనరావు, ఓసి అభ్యర్థి చీకటి బేబీ శకుంతల, జంద్రల్ మహిళ అభ్యర్థి లక్కినేని అలేఖ్య లకు పదవిని దక్కించుకున్నారు. మొదటి సారి 2025 లో రిజర్వేషన్ లో భాగంగా ఎంపీపి పదవి యస్టి జనరల్ కు దక్కనుంది. యస్టి వర్గాలలో రాజకీయ చక్రం తిప్పగలిగే అభ్యర్థికి సీటు దక్కుతుందో మరోలా వ్యవహరిస్తారో అన్న విషయం మరికొద్ది రోజుల్లో తేలనుంది. మండలంలో పెద్ద పదవి ఎవరికీ భరించనుందోనని ప్రజలు ఆసక్తితో ఉన్నారు. ఈ పదవితో సమర్థవంత మైన పాలన అందించేవారు వస్తారో లేక నామమాత్రంగా పదవిని అలంకరించే వారిని ఎంపిక చేసి వెనక నుండి చక్రం తిప్పేవారు వస్తారో చూడాలి. రాజ్యాంగ బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి వన్నె తెచ్చేవారు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండటం వల్ల నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు దారులు వారివారి దరఖాస్తు దారులు ఇన్‌వార్డులో సమర్పించాలని, వాటిని సంబంధిత విభాగాలకు పంపుతారని చెప్పారు. దీనిని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.

# చివరి ఆశ..!

**-బిసి స్థానాలపై ప్రభావం**
**-ఏం జరుగుతుందోనని ఉత్కంఠ**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జనరల్ కేటగిరి ఆశావాహులకు ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల రిజర్వేషన్ తో నిరాశ మిగిలింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూబీసీ డెడికేషన్ కమీషన్ విడుదల చేసిన జాబితా...జీవో నెంబర్ 9 ని రద్దు చేయాలని హైకోర్టు, సుప్రీంకోర్టు లో పిటిషన్ వేయటంతో కోర్టు తీర్పు తో ఆశలు పెట్టుకున్నారు. ఆరో మరియు ఎనిమిదో తేది ఎప్పుడు వస్తుందో... తీర్పు అనుకూలంగా వస్తే బాగుండు అనే ఆశలో ఉన్నారు.

### జీవో ఏ విధంగా వస్తుందో....

ఒక వైపు ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్ ప్రామాణికంగా చేసుకుని గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది. పోటీకి సిద్ధమైన అశావహులు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా హల్‌చల్ చేశారు. నాయుకులు వద్దకు వెళ్లి తన అభిప్రాయాలను చెప్పి మద్దుతు ఇవ్వాలని ఆశ్వీరదించాలని కోరుతూ ప్రత్యేకత ను చాటుకున్నారు. అయితే కోర్టు తీర్పు రిజర్వేషన్ మార్పు పై ప్రజలు అడిగిన ప్రశ్నలకు మాత్రం అధికారులు అచీతూచీ సమాధానం ఇస్తున్నారు. రిజర్వేషన్ కేటాయింపు పై ప్రభుత్వం ఇచ్చే జీవో ఆధారంగానే కేటాయింపులు ఉంటాయని చెబుతున్నారు. కోర్టు తీర్పు 42 శాతం బీసీ రిజర్వేషన్ కేటాయింపు కు వ్యతిరేకంగా వస్తే..ప్రభుత్వం 2019 ఎన్నికల విధానమే అమలు చేయాలని చెబుతుందా...ఏమైనా మార్పులు, చేర్పులు చేసి కొత్త జీవో విడుదల చేస్తుందా అనేది కీలకం అని తెలుస్తుంది. గతంలో జిల్లా యూనిట్ గా చేసుకుని ఎస్సీ, ఎస్టీ జనాభాలను పరిగణలోకి తీసుకుని సీట్లు కేటాయింపు చేశారు.దీంతో జిల్లాలో 42 శాతం సీట్లు ఎస్టీలకు కేటాయించారు. ఇప్పుడు రాష్ట్ర యూనిట్ గా చేసుకుని సీట్ల కేటాయింపు చేయటంతో సీట్లు తారుమారయ్యాయి. ఎస్టీలు ఉన్న గ్రామాలను సైతం జనరల్ కు కేటాయించారు. ఒక్కటి,రెండు ఉన్న బీసీలకు మిగతా మొత్తం ఎస్టీలు ఉన్నప్పటికీ బీసీలకు కేటాయించారు. ఇలా అనేక అభ్యంతరాలు ఉన్నాయి. ఇన్ని పరిణామాలు మధ్య ఉన్న సమస్య కు 8 వ తేదిన పరిష్కారం దోరకనుంది. కాగా అందరిలో ఎనిమిదో తేది ఎప్పుడు వస్తుందో తీర్పు ఎలా వస్తుందో అనే ఉత్కంఠత పెరిగింది. పోటీకి సిద్ధమతున్నవారు..ఇప్పుడే ఖర్చు పెట్టకుండా తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని వారి వారి గాడ్ ఫాదర్స్ చెబుతున్నారు.

### రెండో జాబితా తప్పదా.....?

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపధ్యం లో కోర్టు తీర్పు ఎలా వస్తే ఏం చేయాలి..అనే పనిలో అధికారులు నిమగ్నమైన్నట్లు తెలిసింది. 42 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తే వెంటనే మరో జాబితా విడుదల చేసేందుకు అధికార యంత్రంగం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్ కల్పించి సీట్ల కేటాయింపు చేశారు. ఇప్పుడు 42శాతం కు పెంచటానికి మరో19 శాతం అదనంగా సీట్లు పెంచటం జరిగింది. ఇప్పుడు జీవో 9 రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ సీట్ల పై పెద్దగా ప్రభావం పడకపోవచ్చు. ప్రస్తుతం బీసీలకు కేటాయించిన సీట్లు తగ్గే అవకాశం ఉంది. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలలో కూడ మార్పు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం మీద కోర్టు తీర్పు చివర ఆశ గా ఆశావహాలు ఎదురుచూస్తున్నారు.

# నరక ప్రయాణం..!

**గుబ్బగుర్తి రోడ్డులో లాలాపురం వద్ద ఎర్ర వస్త్రంతో ప్రమాద హెచ్చరిక**





**ప్రజాపక్షం/కొణిజర్ల :** పల్లిపాడునుంచి గుబ్బగుర్తి మీదుగా ఏన్కూరు ప్రయాణించలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిందే. పల్లిపాడునుంచి గుబ్బగుర్తి, అంజనాపురం, జన్నారం మీదుగా ఏన్కూరు మండల కేంద్రం వరకు గత 7 సంవత్సరాల క్రితం సింగల్ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త గూడెం వెళ్లేందుకు ఇది దగ్గర దారి కావడంతో ద్విచక్రవాహనాలు, కార్లు, ప్రయివేటు బస్సులు, లారీలు ఎక్కువసంఖ్యలో ఈ రోడ్డుగుండానే ప్రయాణిస్తున్నాయి. ఎక్కువసంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుండటంతో పాటు వర్షాలు ఎక్కువగా కురవడంతో రోడ్డు గుంతలమయంగా మారింది. అధికారులు ఎవరూ దీన్ని పట్టించుకోకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో ప్రయాణించేవారు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఏమాత్రం ఆదమరిచి ప్రయాణిస్తే ఏకంగా నరకలోకానికే ప్రయాణం సాగిస్తారు. వర్షం కురిసే సమయంలోనైతే రోడ్డుమీద నీరు ప్రవహించి గుంతలు పూర్తిగా నీటితో మునిగి గుంతకనపడుకుండా పోతుండటంతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. లాలాపురం వద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడంతో ఎక్కువమంది ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతుండటంతో లాలాపురం గ్రామస్థులు ఆదివారం పెద్ద గుంతలవద్ద గుంతకు రెండువైపులా కర్రలు కట్టి ఎర్రని వస్త్రంతో ప్రమాదాన్ని తెలియజేవిధంగా ప్రమాదహెచ్చరికన ఏర్పాటుచేశారు. ప్రయాణీకులు అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గుంతలను కనీసం పూడ్చుడంలేదని రోడ్డుట్యాక్స్ ముక్కిపించి వసూలు చేస్తారుకాని ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలిమరి.

# గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు లేక పాట్లు..!

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని తొమ్మిది గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు లేక పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు అనేక పాటులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. మండల పరిధిలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, చిన్న కోరుకొండి, తెలగవరం, మర్లపాడు, లక్ష్మీపురం, లింగాల, ఎర్రబోయినపల్లి 9 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు గత నెలరోజులకు పైగా లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు, వీధి దీపాలు, చెత్త ట్రాక్టర్ నిర్వహణ, డ్రైనేజీ లో మురుగు నీరు తొలగింపు గృహాల మధ్య పిచ్చి మొక్కలు తొలగింపు బ్లీచింగ్, ఫాగింగ్, పైప్ లైన్ లీకేజీలు తదితర పనులన్నీ నిలిచిపోయినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్మికులకు అందాల్సిన వేతనాలు మంజూరైన కూడా ఖాతాలలో జమ చేసేందుకు ప్రత్యేక అధికారి లేనందున బతుకమ్మ, దసరా పండుగలకు వేతనాలు అందక కుటుంబాలు సంతోషములో లేవని వారు తెలుపుతున్నారు. గతంలో ఉన్న ప్రత్యేక అధికారులు బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్ళటం వలన వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నట్టు ప్రజలు తెలుపుతున్నారు. నిధులు మంజూరుకు నగదు డ్రా చేసేందుకు గ్రామాల్లో పాలన నిర్వహణకు ప్రత్యేక అధికారులు లేకపోవడం వలన అనేక పాటులు ఎదుర్కొంటున్నట్లు ఆయా గ్రామాల ప్రముఖులు ప్రజలు పంచాయతీ కార్మికులు తెలుపుతున్నారు ఈ విషయమై ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్మికులు సబ్ కలెక్టర్ కల్లూరు కు కార్మికులు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ఎంపీడీవో చంద్రశేఖర్ ను వివరణ కోరగా జిల్లా డిపిఓ కు సమాచారం అందించామని తెలిపారు.


## ఘనంగా కనకదుర్గ అమ్మవారి నిమజ్జనం





**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని మర్కోడ్ గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోని కనక దుర్గ అమ్మవారికి నవరాత్రులు ఘనంగా పూజలు చేసి భక్తులు ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. విగ్రహ దాత ముకుందపురి దయాకర చారి లక్ష్మీ ప్రసన్న అమ్మవారి 11 విజయ...అమ్మవారి 11 రోజులు పూజ సామాగ్రి దాత అనుములు వెంకటేశ్వర్లు స్వప్న, పురోహితుల దాత తాటికొండ గోవిందచారి సరస్వతి, అన్నదానం, వాటర్ దాత కోతి చంద్రశేఖర్, రేణుక డీజే ఖర్చుకి పొదిలా రాము, లక్ష్మీ, కోలాటం ఖర్చు రణం, మల్లికార్జున్, కసబోయిన వెంకటేశ్వర్లు, మన్యం సుబ్బారావు, ఈశ్వరోజు అంజయ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు నందిగామ, వీగేంద్ర చారి, అచ్చుత్ కృష్ణ, రాజా, అకిరాణదన్, గణేష్, వంశీ, ఆకాష్, సిద్దు, హుతేష్, సద్గుణచారి, సదయ్య, నాగేశ్వరరావు, సత్యం, గోవిందచారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అమ్మవార్ల నిమజ్జనం



**ప్రజాపక్షం/భద్రాచలం :** పావన గోదావరి నదిలో అమ్మవార్ల నిమజ్జన కార్యక్రమం పూర్తి ప్రశాంత వాతావరణంలో జరుగుతోంది. నిమజ్జనం కోసం జిల్లా నలు మూలల నుండి పెద్ద ఎత్తున అమ్మవార్ల విగ్రహాలు గోదావరి తీరానికి తరలి వస్తున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీరంలో రెవెన్యూ, గ్రామపంచాయితీ, పోలీస్, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అదేవిధంగా ఎన్‌డిఆర్ ఎఫ్, ఐటిసి బృంధాల సమన్వయంతో దుర్గాదేవివిగ్రహాలను అత్యంత భక్రిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేస్తున్నారు. నిజ్జనం సందర్భంగా ప్రజలు, ఉత్సవ కమిటీల సభ్యులు అధికార్లకు సహరించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహాశిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు, ఎంపిఐ పుల్లయ్య, ఇరిగేషన్ డిఇ మధు, వెంకటేశం, జిపిఇఓ శ్రీనివాస్, సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో మూడో లయన్స్ క్లబ్



**ప్రజాపక్షం/భద్రాచలం :** లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన క్లబ్ ఆదివారం నాడు ఆవిర్భవించింది. ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం హోటల్లో క్లబ్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ క్లబ్ సేవలు మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే నూతన క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్లబ్ అధ్యక్షులుగా చల్లగుళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్యా రంజి, కోశాధికారిగా జి భరత్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన క్లబ్ ప్రమాణస్వీకారం ఈనెల 11వ తేదిన లయన్స్ క్లబ్ గవర్నర్ సమక్ష్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాస్రావు, కార్యదర్శి సిద్దారెడ్డి, మాజీ అధ్యక్షులు చావా లక్ష్మీ నారాయణ, హరిచంద్ర నాయక్, సోమశేఖర్, బాల నర్సారెడ్డి, గాదె మాధవరెడ్డి, బి వెంకటరెడ్డితో పాటు లయన్స్ సభ్యులు పెల్లి గంగారెడ్డి, కంభంపాటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లా వెంకట్‌రెడ్డికి ఘన సన్మానం



ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి ఖమ్మం వచ్చిన సిపిఐ నాయకులు పల్లా వెంకటరెడ్డిని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

చండీఘర్‌లో గత నెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయ మహాసభల్లో పల్లా వెంకటరెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శాసన సభ్యునిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యులుగా గతంలో పల్లా వెంకటరెడ్డి పనిచేశారు. సన్మానించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జాతీయ సమితి సభ్యులు ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ముత్యాల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, అజ్మీర రామ్మూర్తి, శ్రీనివాస్, మున్నా లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సవరించిన ఆధార్ రుసుముల వివరాలు ప్రదర్శించాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సవరించిన ఆధార్ సేవల రుసుములను ఆయా ఆధార్ సెంటర్ల నిర్వాహకులు సవరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సవరణ అక్టోబర్ 1వ తేది నుండి అమల్లోనికి వస్తుందని తెలిపారు. బయోమెట్రిక్ అప్‌డేట్ 57సం.లు ఉన్న వారికి ఒక సారి ఫ్రీగా చేయనుండగా, 1517 మధ్య వయస్కులకు ఒక సారీ ఫ్రీగా మిగతా సందర్భాల్లో రూ.125 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలు అప్‌డేట్ చేసే వివరాలు బయోమెట్రిక్‌తోపాటు చేస్తే ఫ్రీగా చేయనుండగా, వేరుగా చేస్తే రూ.75 చెల్లించాల్సి ఉంటుంది. ఐడి చిరుమానాకు డాక్యుమెంట్ చేర్చి అప్‌డేట్ మై ఆధార్ పోర్టల్ ద్వారాచేస్తే ఫ్రీగా, ఎన్‌రోల్‌మెంట్ సర్వీస్ కోసం రూ.700, మిగతా వ్యక్తులకి రూ.350 తీసుకుంటారు. ఆధార్ డౌన్‌లోడ్ చేసి ముద్రించుకోవడానికి రూ.40 చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు, గుర్తింపు పొందిన సెంటర్లను మాత్రమే వినియోగించు కోవాలని, ప్రజల్లో ఏ విధమైన అపోహాలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆయిల్ ఫెడ్ అవకతవకలపై దర్యాప్తు జరపాలి

## -ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సులో రంగారెడ్డి




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఆయిల్ ఫెడ్ సంస్థలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు నేత, మాజీ శాసన సభ్యులు జులకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుంబూరు మహేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినా సరైన పద్దతిలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వకపోవడంతో సాగుకు ముందుకు రావడం లేదన్నారు. భారతదేశంలో 50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నెరవేరాలంటే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ధర పడిపోకుండా టన్నుకు రూ. 25వేలు నిర్ణయించాలన్నారు. బహుళ జాతి సంస్థల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వాలు పామాయిల్, పత్తి దిగుమతి సుంకం తగ్గింపు లేదా పూర్తిగా ఎత్తివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ రైతులకు సరఫరా చేసిన మొక్కలు జన్యుపరమైన లోపంతో గేలలు రాక ఏడేళ్లు పెంచిన తోటలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలన్నారు. ఆయిల్ పామ్ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పార్లమెంట్ సమావేశాల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్యలను ప్రస్తావించేలా పార్లమెంటు సభ్యులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేత బొంతు రాంబాబు, కొక్కెరపాటి పుల్లయ్య, కారం శ్రీరాములు, జోగిబాబు, వెంకట్రావు, దొడ్డా చక్రధర్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో నాసిరకం విద్యుత్ లైట్లు ఏర్పాటు

## -గత సమావేశంలో క్వాలిటీ లైట్లు పెట్టాలని ఆదేశించిన ఎమ్మెల్యే

## -ఎమ్మెల్యే ఆదేశాలు భేఖాతర్





ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో వీధిలైట్ల విద్యుత్ కాంట్రాక్టర్ తనకు నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నాసిరకం విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నాడు. గత రెండు నెలలు క్రితం వైరా మున్సిపాలిటీలో మున్సిపాల్ సిబ్బందితో అధికారులతో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించినప్పుడు మున్సిపలిటీ పరిధిలోని 20 వార్డుల్లో నాసిరకం విద్యుత్ లైట్లు కాకుండా హెచ్‌డి క్వాలిటీ కలిగిన నాణ్యమైన లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాని ఆ విషయం ఆ కాంట్రాక్టర్‌కు వర్తించదు అనుకుంటూ తన ఇష్టానుసారంగా వీధిలైట్లు ఏర్పాటు నాసిరకంగా చాలిచాలని విద్యుత్ కాంతులతో వెలిగే లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీలో మొత్తం ఉన్న వీధిలైట్లు విద్యుత్ స్థంభాలు, ఎన్ని లైట్లు వెలుగుతున్నాయి. ఎన్ని లైట్లు వెలగడం లేదు. ఇది ఎవరైనా పట్టించుకుంటున్నారా, వేసిన లైట్లు వెలుగుతున్నాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా లైట్లు, కాంతి వస్తుందా అనే పర్యవేక్షణ కూడా లేదనే చెప్పవచ్చును. విద్యుత్ లైట్లు ఏర్పాట్లు కాంట్రాక్టర్ తాను చెఇప్పందే వేదం చేసిందే శాసనం అనే తీరును ప్రదర్శిస్తున్నాడు. నాణ్యమైన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా తక్కువ రేట్లతో వచ్చే లైట్లు తీసుకొచ్చి రోడ్లపై వీధిలైట్లుగా వేస్తున్నారు. అసలు ఒక్కొక్క వీధిలైటుకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు ఎంత విద్యుత్ కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్‌లో కాంట్రాక్ట్ ఒప్పందం ప్రకారం ఎలాంటి లైట్లు వేయాలి. కాని ఎలాంటి నిబంధనలను ఆ కాంట్రాక్టర్ పాటించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపాల్ అధికారులు జోక్యం చేసుకొని నాసిరకం లైట్లు కాకుండా నాణ్యతతో కూడి హెచ్‌డి క్వాలిటీతో ఉండే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.




# సిపిఐ కార్యాలయానికి పువ్వాడ







ప్రజాపక్షం/ఖమ్మం : సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన పువ్వాడ నాగేశ్వరరావు ఆదివారం సిపిఐ కార్యాలయానికి వచ్చారు. కొద్ది విరామం తర్వాత వచ్చిన పువ్వాడకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయన శత వసంత ముగింపు సభల గురించి నాయకున్ని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలను పేరు పేరున పలకరించారు. ఆదివారం సాయంత్రం జరిగిన శత వసంత ముగింపు సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ నారాయణ, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, చాడ వెంకటరెడ్డి, అజీజ్‌పాషా తదితరులతో ఆయన సంభాషించారు.

# తొమ్మిదవ షెడ్యూల్‌లో చేరిస్తేనే రిజర్వేషన్ పెంపు : ఎంపి వద్దిరాజు




ప్రజాపక్షం/ ఖమ్మం : బిసి రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చిన తర్వాతే రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఆదివారం బిసి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బిసి రిజర్వేషన్ అమలు కాదని తెలిసినా ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో మరిన్ని సంఘటిత పోరాటాలు అవసరమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ బిజెపిపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ సాధించేంత వరకు తొమ్మిదవ షెడ్యుల్‌లో చేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. దేశంలో బిసిలలో రాజకీయ చైతన్యం పెరిగిందని, స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లోనూ బిసి రిజర్వేషన్ సాధించేంత వరకు పోరాటం జరగాలని రవిచంద్ర సూచించారు.

# శ్రీ చైతన్యలో పల్లవికి అభినందన సభ

## -తమ కళాశాలకు ఎంతో గర్వకారణం : చైర్మన్ శ్రీధర్




ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లుపంచాయతీపరిధిలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో తాళ్లూరి పల్లవికి ఆదివారం అభినందన సభను నిర్వహించారు. శనివారం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంపై కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడారు...తమ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థిని ఇంతటి గొప్ప ఘణత సాధించడం తమకేంతో గర్వకారణం అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పల్లవిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పల్లవిని శాలువలతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, డైరెక్టర్ శ్రీ విద్య, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ, అకాడమిక్ డీన్ డాక్టర్ వి. సురదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ఏజిమ్ బ్రహ్మం, పాలిటెక్నిక్ ఇన్‌చార్జి సిహెచ్ కృష్ణప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.